302) రీతిగౌళ

ప॥ విచ్చి చెప్పరాదు వింతలు యీ భావాలు। రచ్చల కెక్కెను అంత రవ్వసేయ నేటికి॥

చ॥ వలపులలోనివే వడిగొన్న యాసలెల్ల। సెలవులలోనివే సిగ్గులెల్లాను।
పిలుపులలోనివే ప్రియములు గలవెల్లా। కులికి కులికి యేలే కొసరేవు పతిని॥

చ॥ చనువులలోనివే సరసములెల్లాను। నవ్వులలోనివే నయములెల్లా।
మనసులలోనివే మచ్చికలు గలవెల్లా। వొనర నింకా నేలే వొరసేవు పతిని॥

చ॥ నమ్మికలోనివే నానాటి వొడబాట్లు। వుమ్మడి వయసులోనే వొద్దికలెల్లా।
నెమ్మది గూడె నతడు నిన్ను నిట్టె బుజ్జగించి। చిమ్మకువే గోళ్ళను శ్రీవేంకటపతిని॥